# బీఆర్ఎస్‌కే అన్నివర్గాల మద్దతు

- కాంగ్రెస్, బీజేపీల మాయ మాటలను ప్రజలు నమ్మరు
- మెదక్ నియోజకవర్గం వ్యాప్తంగా జోరుగా బీఆర్ఎస్ ప్రచారాలు

రామాయంపేట/మెదక్ మున్సిపాలిటీ/మెదక్ రూరల్/చిన్నశంకరంపేట/ రామాయంపేట రూరల్/నిజాంపేట, నవంబర్ 18: అన్ని వర్గాల ప్రజల మద్దతు బీఆర్ఎస్ పార్టీకే ఉందని, ప్రచారానికి ఎక్కడికి వెళ్లిన ప్రజలు బీఆర్ఎస్‌కే పూర్తి మద్దతు తెలుపుతున్నారని పురపాలిక చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్ అన్నారు. శనివారం రామాయంపేట పురపాలికలోని 12 వార్డుల్లో వార్డు కౌన్సిలర్లు ఇంటింటి ఎన్నికల ప్రచారాలు చేపట్టారు. పట్టణంలోని వార్డుల్లో పురపాలిక చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, వైస్ చైర్మ్ పుట్టి విజయలక్ష్మి, కౌన్సిలర్లు దేమె యాదగిరి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాల్గవ వార్డు కౌన్సిలర్ గజవాడ నాగరాజు, 11వ వార్డులో చిలుక గంగాధర్ తదితరులు విస్తృతంగా ప్రచారాలు చేపట్టి బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలని అభ్యర్థించారు. గ్రామాల్లో కాంగ్రెస్, బీజేపీ పార్టీల మాయ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో చింతల ఏసుపాల్, అశోక్, బాలుగౌడ్, ఎస్కే హైమద్ పాల్గొన్నారు.

☛ ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పలు వార్డుల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, మున్సిపల్ కౌన్సిలర్లు, బొద్దుల లక్ష్మి, బట్టి లలిత, సుంకయ్య బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో మాజీ కౌన్సిలర్ జగదీశ్, బీఆర్ఎస్ నాయకులు కృష్ణ, గట్టేశ్, గణేశ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

☛ జిల్లా కేంద్రంలోని 9, 20వ వార్డుల్లో శనివారం ఆయా వార్డు కౌన్సిలర్లు మేడి కల్యాణి, లక్ష్మీనారాయణగౌడ్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డిని గెలిపించాలని ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్‌రావు, నాయకులు ఫాజిల్, సుధాకర్, ఉమర్, సురేశ్, సోహెల్, హరి, విజయ్, లక్ష్మణ్, కుమార్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

☛ అన్ని వర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యమని మాజీ జడ్పీటీసీ బిజ్జ విజయలక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని రజాక్‌పల్లి గ్రామంలో నిజాంపేట సర్పంచ్, ఎంపీటీసీ అనూష, లహరి, నస్కల్ మాజీ సర్పంచ్ అనితతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడతున్న సంక్షేమ పథకాలను గ్రామస్తులకు వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సంపత్ ఉన్నారు.

☛ మెదక్ మండలంలోని రాజ్‌పల్లి, మంబోజిపల్లి, చిట్యాల, జానకంపల్లిలో బీఆర్ఎస్ శ్రేణులు శనివారం ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ గడపగడపకూ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి మెదక్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆంజనేయులు, సర్పంచులు వెంకటేశం, గంజి ప్రభాకర్ ఉప సర్పంచులు బీఆర్ఎస్ నాయకులు ఎలక్షన్ రెడ్డి, రాములు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

☛ కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం తథ్యమని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మ్యాడం బాలకృష్ణ ధీమా వ్యక్తం చేశారు. మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డికి మద్దతుగా శనివారం సర్పంచ్ శారదతో కలిసి చిన్నశంకరంపేటలోని టి. మాందాపూర్ గిరిజనతండాలో గజగట్లపల్లిలో సర్పంచ్ మీనా ఇంటింటికి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో రవీందర్, సుధాకర్‌నాయక్ పాల్గొన్నారు.

☛ రామాయంపేట మండలం అక్కన్నపేటలో బీఆర్ఎస్ కార్యకర్తలు శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి సీఎంగా కేసీఆర్‌ను, మెదక్ ఎమ్మెల్యేగా పద్మాదేవేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యర్తలు నరేందర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.



మెదక్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, ఏఎంసీ చైర్మన్ జగపతి తదితరులు



రామాయంపేట పట్టణం ఎనిమిదో వార్డులో ప్రచారం చేస్తున్న పురపాలిక చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్



రామాయంపేట పట్టణం మూడో వార్డులో ప్రచారం చేస్తున్న పురపాలిక వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి



నిజాంపేట: రజాక్‌పల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న మాజీ జడ్పీటీసీ విజయలక్ష్మి



మెదక్ మున్సిపాలిటీ తొమ్మిదో వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ కల్యాణి



మెదక్: రాజ్‌పల్లిలో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న వైస్ ఎంపీపీ ఆంజనేయులు

## కార్యకర్తలను కాపాడుకుంటాం

- మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి

చిన్నశంకరంపేట, నవంబర్18: ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం గ్రామానికి చెందిన టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆర్ పీఎం రాములు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. జంగరాయి గ్రామానికి చెందిన 50 మంది బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పద్మాదేవేందర్‌రెడ్డి, గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏకే గంగాధర్‌రావు, జడ్పీటీసీ మాధవి , మండల రైతుబంధు అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీలో చేరిన మహిళలతో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

## కాంగ్రెస్ తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

- ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి

రామాయంపేట, నవంబర్ 18: కాంగ్రెస్ ముద్రించి, పంపిణీ చేసిన కరపత్రాలు, తప్పుడు ఆరోపణలపై దమ్ముంటే చర్చకు రావాలని ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి సవాల్ విసిరారు. శనివారం రామాయంపేటలోని బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఏదైనా అడగాలనుకుంటే నేరుగా రావాలని, తాను సమాధానం చెబుతానన్నారు. కోనాపూర్ సొసైటీలో అక్రమాలకు పాల్పడ్డట్లు నిరూపించడానికి ఎక్కడ చర్చ పెట్టినా తాను రావడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కలెక్టర్, పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి కరపత్రాలు పంపిణీ చేయించే ముందు అన్ని రకాల ఆలోచనలు చేసుకోవాలన్నారు. ఓడిపోతామనే భయంతోనే ఈ రకంగా ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అక్రమాలు, భూ కబ్జాలకు పాల్పడినట్లు రుజువు చేస్తే చట్టం వేసే శిక్షకు తాను సిద్ధమన్నారు. కరపత్రాల పంపిణీలో కుట్రదారులుగా 11మంది ఉన్నారని, వారిని వదిలిపెట్టే ప్రసక్తేలేదన్నారు. సమావేశంలో మెదక్ నియోజకవర్గ అసెంబ్లీ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, రామాయంపేట పురపాలిక చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ బాదె చంద్రం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గజవాడ నాగరాజు, బాలుగౌడ్, పాతూరి ప్రభావతి, మర్కు దత్తు, చింతల రాములు, వెంకట్‌రెడ్డి, శ్రీనువాస్, కర్రె రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



రామాయంపేట: విలేకరుల సమావేశంలో కరపత్రాలను చూపిస్తున్న ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు



మంత్రి కేటీఆర్ కలిసిన దామరచెర్వు సర్పంచ్ శివప్రసాద్‌రావు

## మంత్రి కేటీఆర్‌ను కలిసిన నాయకులు

రామాయంపేట రూరల్, నవంబర్18: రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్‌ను రామాయంపేట మండలం దామరచెర్వు సర్పంచ్ పడాల శివప్రసాద్‌రావు, పంచాయితీ పాలకవర్గం కలిశారు. శనివారం కామారెడ్డిలో నిర్వహిస్తున్న సభకు వెళ్తుండగా మంత్రి కేటీఆర్‌ను కలిశామని సర్పంచ్ తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో వార్డు సభ్యులు డానియల్, ప్రసాద్ ఉన్నారు.



వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

## ఖైదీలకు వ్యాధులపై అవగాహన

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 18: జిల్లా కేంద్రంలోని సబ్‌జైళ్లలోని ఖైదీలకు శనివారం తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సోసైటీ ఆధ్వర్యంలో హెచ్‌ఐవీ, టీబీ, లెప్రసీ తదితర వ్యాధులపై అవగాహన పరీక్షలు నిర్వహించారు. వ్యాధులు సంక్రమించకుండా ముందస్తు తీసుకోవాల్సిన చర్యల గురించి ఖైదీలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా జైళ్ల సూపరింటెండెంట్ దశరథం, పీపీఎమ్ ఆశోక్, పీఎమ్‌వో శంకర్ పాల్గొన్నారు.



ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేస్తున్న అధ్యాపకులు విద్యార్థులు

## ప్రజాస్వామ్యాన్ని ఓటుతో పరిరక్షించాలి

చిన్నశంకరంపేట, నవంబర్18: ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలని ప్రిన్సిపాల్ నాగేందర్ సూచించారు. శనివారం చిన్నశంకరంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్నికల సంఘం అందించిన విద్యార్థుల హామీ పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఓటు హక్కుపై అధ్యాపకులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.



రుద్రదేవి యజ్ఞంలో పాల్గొన్న ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

## ఘనంగా కార్తికమాస పూజలు

రామాయంపేట, నవంబర్ 18: రామాయంపేట పట్టణంలోని కార్తికమాస పూజల్లో భాగంగా సంఘ సేవకుడు నాగభూషణంచారి సొంత స్థలంలో ప్రతిరోజు అన్నదానం చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం రుద్రదేవి కార్తిక మాసం సందర్భంగా యజ్ఞం చేపట్టారు. వృద్ధ దంపతులు కైరంకొండ తిరుమలయ్య–బాలలక్ష్మి పాల్గొని పూజలు చేపట్టారు. కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి, లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.